Namaste Telangana

# బీసీ జూనియర్ కళాశాలల్లో 240 ఉద్యోగాల భర్తీ

- క్లియరెన్స్ ఇచ్చిన ఆర్థికశాఖ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది అప్‌గ్రేడ్ చేసిన 16 బీసీ గురుకుల జూనియర్ కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల భర్తీకి అధికారులు కసరత్తు చేపట్టారు. మొత్తం బీసీ గురుకుల జూనియర్ కళాశాలల్లో 240 రెగ్యులర్ పోస్టులకు, మరో 192 ఔట్ సోర్సింగ్ పోస్టులకు నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకు ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ నియామకాలు జరుపనున్నారు.

**క్యాటగిరీలవారీగా పోస్టుల వివరాలు**

| రెగ్యులర్ ప్రాతిపదికన నియమించే పోస్టులు.. | | ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన .. | |
|---|---|---|---|
| పోస్టు క్యాటగిరీ | సంఖ్య | పోస్టు క్యాటగిరీ | సంఖ్య |
| ప్రిన్సిపల్ | 16 | జూనియర్ అసిస్టెంట్ | 16 |
| జూనియర్ లెక్చరర్ | 176 | ల్యాబ్ అసిస్టెంట్ | 32 |
| లైబ్రేరియన్ | 16 | అటెండర్ | 32 |
| ఫిజికల్ డైరెక్టర్ | 16 | కుక్ | 16 |
| సీనియర్ అసిస్టెంట్ | 16 | మల్టీపర్పస్ వర్కర్ | 96 |
| **మొత్తం పోస్టులు** | **240** | **మొత్తం పోస్టులు** | **192** |